HHR16-1-3-TE

# క్రైస్తవులందరి ఆరోహణమును గురించిన బైబిలు వివరణ - కార్యక్రమము 3

**అనౌన్సర్:** నేటి ద జాన్ ఆంకర్ బర్గ్ షోలో, భవిష్యత్తులో ప్రపంచమంతటిని కుదిపివేయగల మూడు ప్రధాన అంశములను గురించి బైబిలు ఏమి చెబుతున్నదో చూడనున్నాము. మొదటిది, ఎక్కడికి వెళ్లారో తెలియకుండా కోట్లాదిమంది ప్రజలు అకస్మాత్తుగా మాయమైపో నున్నారు; రెండవది, ప్రపంచ నాయకత్వ అధికారము అమెరికా దేశము నుండి తొలగిపోతుంది; మూడవది, ప్రపంచ నాయకుడు తాను అన్ని దేశముల మధ్య శాంతిని మరియు సమరస్యమును తీసుకు వచ్చెదనని ప్రకటించుకుంటాడు. ఇదెందుకు జరుగుతుంది? ఆర్భాటముతోను, ప్రధానదూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు.ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము అని బైబిలు చెబుతున్నది. ఈ అద్భుతమైన విషయము జరుగగానే అవిశ్వాసులు మాత్రమే భూమిపైన మిగిలిపోదురు.

మరియు క్రైస్తవులందరి ఆరోహణమును గురించిన బైబిలు వివరణలను మీకు తెలియ చేయడానికి మన దేశములోనే ప్రఖ్యాత ప్రవచన పండితులుగా పేరుపొందిన ముగ్గురిని నేటి కార్యక్రమమునకు ఆహ్వానించాను. వారెవరనగా: డా. ఎడ్ హిండ్సన్, రావలింగ్ స్కూల్ ఆఫ్ డివినిటీలో డీన్ గాను మరియు లిబర్టీ యూనివర్సిటీలో మతపర విద్యపై ముఖ్య ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. ఆయన "ద కింగ్ ఈజ్ కమింగ్" అనే కార్యక్రమములో వ్యాఖ్యాతగా ఉన్నారు, మరియు ప్రవచనములపై 40 పుస్తకములను వ్రాసారు మరియు ఐదు బైబిలు వ్యాకరణములకు ఎడిటరుగా పనిచేశారు. రెండవవారు, డా. మార్క్ హిచ్ కాక్, డల్లాస్ థియోలాజికలు సెమినరీలో బైబిలు వివరణకు అసోసియేటు ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. ఆయన బైబిలు ప్రవచనములపై 30

పుస్తకములను వ్రాసాడు మరియు ఫైత్ బైబిలు చర్చిలో సీనియర్ పాస్టరుగా ఉన్నారు. ఇక మూడవ వారు, డా. రోనీ రోడెస్, రీజనింగ్ ఫ్రమ్ ద స్క్రిప్చర్స్ పరిచర్యల అధ్యక్షులు. డల్లాస్ థియోలాజికల్ సెమినరీలో బోధకులుగా ఉన్నారు మరియు ప్రవచనములపై 70 పుస్తకములను వ్రాసారు. ద జాన్ ఆంకర్ బర్గ్ షో లోని ఈ ప్రత్యేక శీర్షికకు మిమ్మును ఆహ్వానిస్తున్నాము.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మా కార్యక్రమానికి స్వాగతం. నేను జాన్ ఆంకర్ బర్గ్, కార్యక్రమమును చూస్తున్నందుకు వందనములు. మరలా, మీరు ఇంటర్నెట్ మరియు సోషల్ మీడియా సైటుల ద్వారా మాకు తెలియ చేస్తున్న సమాచారమంతటిని గమనించినప్పుడు ఎంతో ఆసక్తిని కలుగచేస్తుంది. ప్రతి 30 రోజులకు మీలో దాదాపుగా 8 మిలియనుల ప్రజలు మాతో మాట్లాడుతున్నారు. క్రీస్తు ఎప్పుడు రెండవ రాకడలో భూమిపైకి రానున్నారు, సంఘు ఆరోహణమంటే ఏమిటి, శ్రమకాలమంటే ఏమిటో తెలుసుకొనుటకు మీరు చూపిస్తున్న ఉత్సవాహమును చూచి ఈ కార్యక్రమమును రూపొందించుట జరిగినది. బైబిలు ప్రవచనములను గురించిన అనేక ప్రశ్నలు మీ మదిలో ఉన్నవి. ఈ విషయములను మీరు అర్థము చేసుకొనులాగున వివరించడానికి మన దేశములోనే ప్రముఖ పండితులు మన మధ్యను ఉన్నారు. వారెవరనగా డా. ఎడ్ హిండ్సన్, డా. మార్క్ హిచ్ కాక్ మరియు రోన్ రోడ్స్.

అయితే నేడు మనము చర్చించనున్న అంశము మీరు నూతన నిబంధనలోని వాక్య బాగములలో చదువుతున్నట్లుగా, ప్రారంభ క్రైస్తవులు ఎందుకు యేసు సంఘము కొరకు తిరిగి వచ్చుట ఏ నిమిషములోనైనా జరగవచ్చునని ఎదురుచూచారు. దీనిని మీరు తటస్థ సిద్ధాంతము అని కూడా పిలువవచ్చు. ఈ రోజు మేము ఈ విషయమును బలపరిచే వచనములను మీకు చూపించనై యున్నాము. తరువాతి క్షణములో యేసు క్రీస్తు

వస్తాడా? బైబిలు ఏమి తెలియచేస్తున్నది? గత రెండు వారములుగా చూడనటువంటి వారి కొరకు ఇప్పటి వరకు మేము చర్చించిన వాక్య భాగములను మరొక్కసారి గుర్తుచేయాలనుకుంటున్నాను. అపోస్తలుడైన పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికలో, 1 కొరింథీ 15 అధ్యాయములో, "ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మన మందరము నిద్రించము గాని నిమిషములో, ఒక రెప్ప పాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము అంటున్నాడు." ఎడ్, ఏమిటా మర్మము? ఆయన చెబుతున్న విషయమేమిటి?

డా. ఎడ్ హిండ్సన్: మర్మము అంటే మునుపు తెలియచేయబడనటువంటిది. పాతనిబంధన నుండి మరియు యేసు మాటలనుండి పునరుత్తానమును గురించిన వాగ్దానమునే తెలుసుకున్నారు, కాని సంఘ ఆరోహణము ఎప్పుడు జరుగుతుంది, విశ్వాసులు సజీవములుగా ఎలా కొనిపోబడుదురు, మరియు మృతులైన వారేలాగున లేపబడుదురనే విషయములను గురించి వారికి తెలియదు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : అవును. తరువాత మనము యోహాను 14 అధ్యాయములో యేసు స్వయముగా చెప్పిన మాటలను చూచాము, "మీ హృదయమును కలవరపడనియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచుచున్నారు నాయందును విశ్వాస ముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచినయెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును." మార్క్, అతడు దేనిగురించి చెబుతున్నారు?

**డా. మార్క్ హిచ్ కాక్:** మంచిది, ఇది నాకెంతో ఇష్టమైన వాక్య భాగము ఎందుకంటే ఇక్కడ మనకొరకొక వ్యక్తి ఉన్నాడు, ఒక వాగ్దానము ఉన్నది మరియు ఒక స్థలము ఉన్నది. మరియు మనము కేవలము జరగనున్న కార్యము కొరకు మాత్రమే కాక రానున్న వ్యక్తి కొరకు ఎదురుచూస్తున్నాము. మనము ప్రభువైన యేసు కొరకు ఎదురుచూస్తున్నాము. మరియు ఈ వాక్య భాగము యేసు యేసు ఎప్పుడు మనకొరకు రానున్నారు మరియు మనము ఎక్కడికి వెళ్లనున్నామనే ముఖ్యమైన విషయమును వివరిస్తున్నది. మనము తండ్రి యింటికి వెళ్లనున్నాము. యెందుకనగా కొందరు, మనము రెండవ రాకడలో మధ్యాకాశములో యేసును కలుసుకొనుటకు కొనిపోబడుదుమని అయితే వెనువెంటనే మరలా భూమిపైకి వస్తాము అని చెబుతున్నారు. అయితే ఈ వాక్య భాగము యేసు మనలను కొనిపోవుటకు వచ్చినప్పుడు మనలను తండ్రి యింటికి తీసుకుని వెళతానని చెప్పినట్లుగా తెలియచేస్తుంది. మనము పరలోకమునకు వెళ్ళెదము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును. మరియు రోస్, "బైబిలులో రేప్చర్ ను గురించి ఎక్కడ వ్రాయబడింది? అంటే లేఖనములో రేప్చర్ అనే పదము ఎక్కడ వ్రాయబడలేదు కదా" అంటున్నారు కదా? కనుక, ప్రియులారా ఇప్పుడే ఈ స్క్రీన్ చూడండి, 1 థెస్సలొనీకయులకు 4:16-18. "ఆర్భాటముతోను, ప్రధానదూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును;" తరువాత అతడు, "క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము" మరియు పౌలు తనను కూడా కలుపుకుంటూ, "వారితోకూడ ఏకముగా ... మేఘములమీద కొనిపోబడుదుము అంటున్నాడు." ఇక్కడే రేప్చర్ అనే పదము ఉన్నది, గ్రీకులో హర్పజో, మరియు లేటినులో రపారే, కనుక ఈ రపారే అనే పాదములోనుండే రేప్చర్ అనే పదము వచ్చింది. "ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము [రేప్చర్].

కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము. కాబట్టి మీరు ఈ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి." ఈ వాక్య భాగము మిగిలిన రెండు వాక్య బాగములతో ఎలా అనుసందానము చేయబడుతుంది?

**డా. రోనీ రోడెస్:** మంచిది, ఇది అనేక రీతులుగా అర్ధమిస్తుంది. ఉదాహరణకు దీనిని మనము యోహాను 14:1-3 లో వ్రాయబడినట్లుగా క్రీస్తు ప్రజలను భూమిపైనుండి కొనిపోతున్నట్లుగా లేక క్రైస్తవులను భూమిపై నుండి కొనిపోతున్నట్లుగా భావించ వచ్చు. దీనిని మీరు "నా యొద్ద ఉండుటకు" అని కూడా అర్ధము చేసుకోవచ్చు. అయితే 1 థెస్సలొనీకయులకు 4:16-17 వివరించబడిన విధాన మేమంటే క్రీస్తు పరలోకమునుండి దిగివచ్చును, ఆయన మధ్యాకాశములోనికి వచ్చును; అప్పుడు మొదటి క్రీస్తునందుండి నిద్రించేవారు లేస్తారు తరువాత విశ్వాసులను క్రీస్తు భూమిపై నుండి కొనిపోవును. వారు మధ్యాకాశములో క్రీస్తును కలుసుకొనునట్లు కొనిపోబడుదురు. అయితే ఈ మూడు వాక్య బాగములలో ఉన్న అద్భుతమైన విషయమేమంటే మనము యేసును ముఖా ముఖిగా కలుసుకుంటాము మరియు ఆయనతోనే నిత్యమైన సహవాసమును కలిగియుంటాము. మరొక అద్భుతమైన విషయమేమంటే ఆ సమయములో మనము ధరించుకునే శరీరములు మహిమ శరీరములుగా మార్పు చెందిన శరీరములకు కేవలము ముసలితనము రాకుండుటే కాదు, మరణము వాటికి కలుగదు మరియు దేవుని సన్నిధిలో నివసించుట కొరకై ప్రత్యేకముగా రూపొందించబడినట్లుగా ఉంటాయి. ఇప్పుడు, దానికి మించిన అద్భుతమేమైనా ఉంటుందా?

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : అవును. ఇదే మన ప్రియులు ఇక్కడ అర్ధము చేసుకోవాలని నేనాసిస్తున్నది. మేము మీకు లేఖనములో వ్రాయబడిన వాక్యములనే చూపించాము. ఈ వచనములు దేనిని తెలియ

చేస్తున్నవనే విషయాన్ని పూర్తిగా మీరు అర్ధము చేసుకోవాలి. నిజమేమిటంటే, మేమీ వచనాలన్నిటినీ చదివాము మరియు వాటిని క్రోడీకరించి మీకు తెలియచేస్తున్నాము. ఎడ్?

**డా. ఎడ్ హిండ్సన్:** ప్రతి క్రైస్తవ మాత శాఖలలో వారు నిశ్చయముగా క్రీస్తు రెండవ రాకడను నమ్ముతున్నారని ఎవరికి వారు గుర్తుచేసుకోవాలని అనుకుంటున్నాను. ఇది ప్రతి ఒక్కరి వేదాంత సూత్రములలోని ఒక భాగము. వారు బాప్టిస్టు వారా, కేథలికులా, ప్రెస్బటేరియనులా, మెథడిస్టులా, ఏ డినామినేషనుకు చెందినవారా, కరిస్మాటికువారా, పెంతెకోస్తువారా అనే వ్యత్యాసము లేకుండా వారందరూ రెండవ రాకడను విశ్వసిస్తున్నారు. ఇయితే అదెప్పుడు ఎలా అనే వాటిపైననే ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నవి. ఇది ఎప్పుడు జరుగుతుంది, ఎలా జరుగుతుంది, ఏ క్షణములోనైనా ఇది తప్పక జరుగుతుందని మనము ఎదురుచూడవలెనా?

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును, ఇప్పుడు మేము మాట్లాడనై యున్న విషయమేమంటే, యేసు ఏ క్షణమైనా వస్తాడని మనకు కశ్చితముగా ఎలా తెలుస్తుంది? ప్రాధమిక క్రైస్తవ సంఘము విశ్వసించినది ఇదే, మరియు దానినే మేము లేఖనములలోనుండి మీకొరకు చూపించనున్నాము. ఆయన ఏ క్షణములోనైనా వస్తాడనే ప్రశ్నతో పాటుగా క్రైస్తవులను భూమిపై నుండి ఎప్పుడు కొనిపోవుననే ప్రశ్నను కూడా చూడనున్నాము, ఆయన మనలను శ్రమల కాలమునుండి, రానున్న ఉగ్రతనుండి మరియు తొమ్మిది యార్డులనుండి తప్పించనున్నాడు, సరేనా?

నేటి మన చర్చను ప్రయులందరికీ అర్ధముగులాగున ఒక అద్భుతమైన వాక్య బాగముతో ప్రారంబిద్దాము. 1 థెస్సలొనీకయులకు 1:9-10. పౌలు థెస్సలొనీకా సంఘమునకు వ్రాస్తూ ఈ మాటలను తెలియచేస్తున్నాడు.

మీరందరు చూచులాగున వాటిని నేను స్క్రీస్ పై ఉంచుతున్నాను. "మరియు మీరు విగ్రహములను విడిచిపెట్టి, జీవముగలవాడును సత్యవంతుడునగు దేవునికి దాసులగుటకును, దేవుడు మృతులలోనుండి లేపిన యేసు, అనగా రాబోవు ఉగ్రతనుండి మనలను తప్పించుచున్న ఆయన కుమారుడైన యేసు," ప్రియులారా, ఇది కశ్చితముగా నమ్మశక్యము కాని వచనము. రోస్ మీరు ప్రారంభించండి.  ఆయన మొదటగా "జీవముగలవాడును సత్యవంతుడునగు దేవునికి దాసు లగుటకును, మీరు విగ్రహములను విడిచిపెట్టి దేవుని అంగీకరించిరి" అంటున్నాడు.

**డా. రోనీ రోడెస్:** మంచిది, అన్యులు అనేక రూపములలో కనిపిస్తున్న దేవుండ్లను విశ్వసిస్తుంటారన్న విషయము మీకు తెలుసు. వారికి నోళ్లుండియూ మాట్లాడలేరు; వారికి చెవులుండియూ వినలేరు; వారు చేతులుండియూ పనిచేయలేరు. వాటికి పూర్తిగా వ్యతిరేకముగా మన దేవుడు సజీవుడైన దేవుడు మరియు మన మధ్య తన కార్యములను చేయగలిగిన వాడు. ఆయన అవిశ్రామముగా ప్రార్ధనలకు జవాబిస్తున్నారు; వారికి కనిపిస్తున్నాడు, తన స్వరమును వినిపిస్తున్నాడు; ఆయన ఎలా క్రియ చేయనున్నాడా తెలియచేస్తున్నారు. నేడు మనము కలిగియున్న వాటి ఆధారముగా ఆయన భవిష్యత్తులో మనకేమి యివ్వనున్నాడో అంత్య కాల సిద్ధాంతముతో పాటుగా అన్నిటినీ తెలియ చేయనై యున్నాడు.

అదే సందర్భములో ఆయన తన కుమారుడు పరలోకము నుండి వచ్చు వరకు వేచియుండమని చెబుతున్న విషయాన్ని గ్రహించాలి. వాక్యము చెప్పనటువంటి వాటిని గమనించినప్పుడు నాకు ఎంతో ఆసక్తిగా అనిపిస్తుంది. మనము ముద్రల తీర్పుకొరకు, బూరల తీర్పు కొరకు లేక పాత్రల తీర్పుకొరకు ఎదురుచూస్తున్నామని వాక్యము తెలియచేయుట లేదు. ఆర్మగిద్దోను వరకు మనము వేచి యున్న తరువాత ప్రభువు సంఘమును కొనిపోవునని చెప్పబడుట లేదు. అలా వ్రాయబడలేదు. వారు తన కుమారుడైన యేసు

కొరకు ఎదురుచూస్తున్నట్లుగా మాత్రమే వ్రాయబడినది. మరొక మాటలో, మరొక మాటలో చూస్తే దేవుడు తలపెట్టిన తరువాతి క్రియ కుమారుడు స్వంఘమును కొనిపోవుటకు వచ్చుట. ప్రవచనముల కేలండరులోని తరువాతి సందర్భము ఇదే. దీనికి ముందు ఏ సూచనలు జరుగవు. రెండవ రాకడకు ముందు ఏడు సంవత్సరములకు సరిపోయేంత సూచనలు జరుగును; అయితే సంఘు ఆరోహణమునకు ముందు ఒక్క సూచన కూడా జరుగదు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : అవును. దీనికి ఇంకా ముందుకు తీసుకు వెళదాము మార్క్. గ్రీకు వ్యాకరణమైన "వేచు యుండుట" అనే పదమును పౌలు ఇక్కడ ఉపయోగించిన విధానము ప్రత్యేకమైనది. దాని నిర్వచనము తెలిపి తరువాత ఒక ఉదాహరణ చెప్పండి.

**డా. మార్క్ హిచ్ కాక్:** మంచిది, ఆయన ఉపయోగించిన అనమెనేయిస్, యొక్క నిజమైన అర్ధము వేచి యుండుట. అనగా ఒకరికొరకు వేచి యుండుట అనవచ్చును. మరొక మాటలో, ఒకరు మీ యింటికి వస్తాము అని చెప్పినప్పుడు వారు ఎప్పుడు వస్తారని మీరు ఎదురుచూచుట వంటిది. కనుక దీని వెనుక ఉన్న అర్ధమేమిటంటే వస్తానన్న వారికొరకు ఎదురుచూస్తూ నీవు నిద్రించుటకు కూడా వెళ్లకుండా ఉండిపోవుట. ఇది యేసు ఏ నిమిషములోనైనా వచ్చును అనే విషయాన్ని ఎంతగానో బలపరుచుచున్నది. యేసు రాకడ తప్పక జరుగుతుంది లేక తప్పక జరుగు క్రియ అని చెప్పుటలో ఆ సందర్భము వెంటనే జరుగును అనే అర్ధమిచ్చుట లేదు; అది కేవలము తప్పక జరుగ వలసిన క్రియ అని మాత్రమే తెలియచేస్తున్నది, కాని అది ఎప్పుడు జరుగుతున్నదని మాత్రము తెలియచేయుట లేదు. సంఘు ఆరోహణము ఏ క్షణములోనైనా జరగవచ్చును.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : అవును, గ్రీకు పండితుడైన A. T. రోబెర్ట్ సన్, దానర్థము వేచి యుండుట కాదు కాని అలా ఎదురుచూస్తూనే ఉండుట అని చెబుతున్నారు. అనగా నీ బంధువులు వస్తున్నారని తెలిసి వారి కొరకు ఎదురుచూస్తున్నారు, వారు అనుకున్న సమయానికి రాలేదు. నీవు వాళ్ళు వచ్చే వరకు ఎంత సమయమైనా నిద్రకూడా పోకుండా ఎదురుచూస్తూనే ఉంటావు.

డా. ఎడ్ హిండ్సన్: జాన్, మనము యేసు రాక కొరకు ఎదురుచూస్తున్నామని గ్రహించు కొనుట ప్రాముఖ్యమైన విషయమని నేననుకుంటున్నాను.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : అవును.

డా. ఎడ్ హిండ్సన్: మనము అంత్యక్రీస్తు రాక కొరకు ఎదురు చూచుటలేదు. అది సంఘ ఆరోహణమును గురించి అర్థము చేసుకొనుటలో భిన్నమైన ఆలోచనను కలుగ చేస్తుంది. సంఘ ఆరోహణము శ్రమల కాలము తరువాత జరుగుతుంది అనుకుంటే మనము అంత్య క్రీస్తు కొరకు ఎదురుచూస్తున్నట్లే, అయితే మనము అంత్య క్రీస్తు కొరకు కాక యేసు క్రీస్తు కొరకు ఎదురు చూస్తున్నామని ఈ వచనములు చెబుతున్నవి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మరియు ఆయన ఈ నిమిషములోనైనా ఆకాశమునుండి వచ్చునని ఎదురు చూస్తున్నారు. వేచి యుండుట అనే మాటకు అర్థమిదే. ఇక్కడే యేసు రాకడ తథ్యమని తెలుస్తుంది. దానిని గురించి మరికొంత వివరించండి.

డా. ఎడ్ హిండ్సన్: మంచిది, ఏమి జరగనున్నాదా అనే ఆకాంక్షతో మీరు వేచియున్నారు. అది ఏ నిమిషములోనైనా జరగవచ్చు. ఇప్పుడు, యేసు మాటలనుండే మనము దానికి ఒక సమయమని లేక ఒక

రోజని నిర్ణయించలేమని అర్ధమౌతుంది. "సమయమును గురించి ఆలోచిస్తూ మీ సమయమును వ్యర్ధము చేసికొనక అన్ని సమయముల యందును సిద్ధముగా ఉండుము ఎందుకనగా యేసు ఏ సమయములోనైనా తిరిగి వచ్చును" అని ప్రజలకు నేను చెప్పుచున్నాను. ఇది ముఖ్యమైనది. మీరు మీ కన్నులను ఆకాశముపై యుంచి పాదములను భూమిపై యుంచుడి. అయన వచ్చు వరకు ఒక పనిని చేయుటకు మనము పిలువబడి యున్నాము. కాని ఆయన ఏ నిమిషములోనైనా వచ్చుననే ఆకాంక్షతో నివసిస్తున్నాము మరియు ఆయన రాక తప్పక జరుగును గనుక సిద్ధపడాలనే ఉద్దేశమును కలిగిస్తున్నది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును, గ్రీకు పండితుడైన W. E. వైన్, వారు ఓపికతో నిత్యమూ యేసు క్రీస్తు కొరకు వేచియుండు వారుగా ఉండాలని చెబుతున్నాడు. కాని మార్క్, థెస్సలొనీకలోని సంఘమునకు ఇట్టి ఆలోచన ఎలా వచ్చింది?

డా. మార్క్ హిచ్ కాక్: మంచిది, పౌలు తన రెండవ పరిచర్య ప్రయాణములో థెస్సలొనీకలో దాదాపుగా మూడు వారములు ఉన్నాడు. ఇక్కడ ఆసక్తికర అంశమేమంటే పౌలు థెస్సలొనీకలోని ప్రజలు అన్య ఆచారములనుండి వచ్చినారని గ్రహించుకున్నాడు. పౌలు అక్కడ కొన్ని వారములే ఉన్ననూ వారికి బైబిలు ప్రవచనములను బోధిస్తున్నాడు. ఇది ఆసక్తికరమైనది ఎందుకంటే నేటికీ కూడా కొందరు ప్రజలతో మీరు చివరిగా మాట్లాడితే అంత్య కాలపు ప్రవచనము వారిని సందిగ్ధములో పడవేసే విషయముని లేక నూతన క్రైస్తవులకు ఇవి చెప్పకూడనివని అంటుంటారు. కాని పౌలు వారియొద్ద కొంత సమయమే ఉన్ననూ అంత్యక్రీస్తు, ప్రభువు ఉగ్రత దినము మరియు సంఘ ఆరోహణము గురించి చెప్పియున్నాడు. ఈ సత్యములన్నిటినీ నేర్పిస్తున్నాడు. మరియు యేసు ఏ నిమిషములోనైనా వచ్చునని పౌలు బోధిస్తున్నాడు. 1 థెస్సలొనీకయులకు 4 లో, "సజీవులముగా నిలిచియుండు మనము" అని పౌలు అంటున్నాడు అంటే తనను

కూడా అక్కడ కలుపు కుంటున్నాడు, ఎందుకంటే యేసు తన జీవిత కాలములోనే వచ్చునని విశ్వసిస్తున్నాడు. కనుక పౌలు యేసు ఏ నిమిషములోనైనా వచ్చునని మరియు వారు ఆయన రాకడ కొరకు ఎదురు చూడాలనే ఆలోచనను వారికి స్పష్టముగా తెలియ చేసాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును. వారు "దేవుడు మృతులలోనుండి లేపిన యేసు, అనగా రాబోవు ఉగ్రతనుండి మనలను తప్పించుచున్న ఆయన కుమారుడైన యేసు, పరలోకమునుండి వచ్చునని యెదురు చూస్తున్నారు". మానమొక విరామము తీసుకోనున్నాము. మేము తిరిగి వచ్చినప్పుడు కొన్ని విమర్శనాత్మక మాటలను వివరించనున్నాము: "మనలను తప్పించువాడు" అంటే ఏమిటి? ఆయన మనలను ఒక విషయమునుండి అనగా ఉగ్రతనుండి రాబోవు ఉగ్రతనుండి తప్పించాడు. ఈ విషయ ఆధారముగా ఆ మాట అర్థమేమిటి? చూస్తూనే ఉండండి, మేము తిరిగి వచ్చి వాటిని వివరించ నున్నాము.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది. తిరిగి వచ్చాము. మనము డా. ఎడ్ హిండ్సన్, డా. మార్క్ హిచ్ కాక్ మరియు డా. రోన్ రోడెస్ తో మాట్లాడుతున్నాము, మరియు మనము ఆసక్తికరమైన విషయమును చర్చిస్తున్నాము: ప్రారంభ సంఘములోని క్రైస్తవులు యేసు ఏ నిమిషములోనైనా వచ్చునని విశ్వసించారా? మరియు యేసు సంఘ ఆరోహణము కొరకు ఏ నిమిషములోనైనా వచ్చునని మనము నమ్మాలా? మనము 1 థెస్సలొనీకయులను దీనిని గురించిన వచనముగా చూస్తున్నాము, మరియు దానిలోని కొన్ని ముఖ్య వచనములను గమనించాము. మనము దేవుడు మృతులలోనుండి లేపిన తన కుమారుడైన యేసు, కొరకు

వేచి యున్నట్లుగా, మరియు ముఖ్యమైన విషయమైన "రాబోవు ఉగ్రతనుండి మనలను తప్పించుచున్న వాని కొరకు" అని చెబుతున్నాడు. ఎడ్, "తప్పించుట" అనే పదము యొక్క అర్థమేమిటో వివరించండి?

**డా. ఎడ్ హిండ్సన్:** అద్భుతముగా నిత్యమూ ఉగ్రతనుండి తప్పించుటను తెలియచేస్తుంది; అనగా రాబోవు ఉగ్రతనుండి మనలను తప్పించు పనిలో ఆయన నిమగ్నమై యున్నాడు. బైబిలు ప్రవచనంలో నున్న ఒక ప్రశ్నే మిటంటే, మనము తప్పించబడవలసిన భవిష్యత్తులో రాబోవు ఉగ్రత అంటే ఏమిటి?

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును. మరియు మార్క్, జార్జ్ మిలిగాస్ నాకెంతో ఇష్టమైనవాడని మీకు తెలుసా. అతడు తప్పించుటనే క్రియ బహు శక్తివంతమైన క్రియ అని చెబుతున్నాడు. మనమిప్పుడు చెబుతున్న వాటితో మీరు దాని నెలా పోల్చగలరు?

**డా. మార్క్ హిచ్ కాక్:** మంచిది, సంఘ ఆరోహణమప్పుడు జరిగే సన్నివేశములను గురించి మీరు ఆలోచిస్తున్నారు. ప్రభువు ఆర్భాటముతోను ప్రధాన దూత శబ్దము తోను పరలోకము నుండి దిగి వచ్చును. విశ్వాసుల శరీరములు ఎక్కడ ఉన్ననూ అనగా సమాధిలో ఉన్ననూ, సజీవంగా కాల్చబడిన వారివి, కొందరు అడవిలో మృగములచేత తినివేయ బడినారు; ఇలా ఇంకా వారి శరీరములు ఎక్కడ ఉండునో అని మీరు ఆలోచించగల స్థలములన్నిటిలోని శరీరములు. ప్రపంచములో స్వంత్రముగా ఉండగలిగిన ఒక్క కణము కూడా ఉండదని ఒకరు చెప్పారు. అనగా, ప్రభువైన యేసు వారి శరీరములన్నిటినీ ఒక చోటికి చేర్చి అక్షయమైన, అమర్త్యమైన మరియు నిత్యమయిన శరీరముగా మార్చివేయును. తరువాత సజీవులముగా నిలిచియుండు మన శరీరములు అక్షయ రొప్పమును ధరించుకుని రెప్పపాటు సమయములో మధ్యాకాశములో ప్రభువును కలుసుకొనుటకు కొనిపోబడెను. వీటన్నిటినీ పిలువగలిగిన శక్తి వాటిని సృష్టించిన దేవునికి మాత్రమే

ఉంటుంది. కనుక సంఘు ఆరోహణ సమయమున ఉగ్రతనుండి తొలగించే దేవుని క్రియ బహు శక్తివంతమైన క్రియ.

డా. రోనీ రోడెస్: దీనిని మీరు అండర్లైన్ చేసియుంచుకోవాలని అనుకుంటున్నాను, ఎందుకంటే అపొస్తలుల కార్యములలోను మరియు యేసు పరిచర్య సమయములో ఆలోచించిననూ యేసు ఒకరిని మరణమునుండి పునరుత్థానము జరిగించినప్పుడు దానిని చూచిన ప్రజలందరూ ఆ పునరుత్థానములో అద్భుతమైన శక్తిని చూచారు. అయితే భూమి అంతటిలో ఒక్క సమయములోనే లెక్కకు మించిన శరీరములు పునరుత్థానం పొందుట మరియు లెక్కకు మించిన సజీవులుగా ఉన్న క్రైస్తవులు మార్పు పొందుటను ఊహించుకోండి. అది ఎవ్వరూ పట్టజాలనంత శక్తి అవుతుంది. దేవునికి అసాధ్యమైనదేదీ లేదని చెప్పబడుతుంది. నా ఉద్దేశము, మనము సర్వ శక్తి కలిగిన మరియు దేనినైనా సాధ్యము చేయగలిగిన శక్తి కలిగిన దేవుని గురించి మాట్లాడుతున్నాము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును.

డా. ఎడ్ హిండ్సన్: మరియు యేసు చేసిన గొప్ప అద్భుతములను చూస్తే: నడవటమంటే తెలియనటువంటి వ్యక్తిని పరుగున వెళ్లిపోవునట్లుగా ఆయన చేసాడు. అది దేవుని అద్భుతము కానియెడల బౌతికంగా, మానవ శక్తికి అసాధ్యమైన క్రియ.

డా. రోనీ రోడెస్: అవును.

డా. ఎడ్ హిండ్సన్: సంఘు ఆరోహణమప్పుడు జరిగే క్రియలోనున్న అద్భుతమైన శక్తిని ఇది వివరిస్తుంది. కొన్ని సార్లు మన ఆలోచనను విమర్శించే వారు, "మంచిది, మీరు రహస్య సంఘు ఆరోహణమును గురించి

మాట్లాడుతున్నారు ఎందుకంటే అది కేవలము విశ్వాసుల కొరకు మాత్రమే జరుగుతుంది" అంటున్నారు. లేదు, అది రహస్యమైన ఆరోహణము కాదు. భూగ్రహమంతటి నుండి మిలియనుల కోలది ప్రజలు ఒక్కసారిగా మాయమగుట రహస్యమైన ఆరోహణముగా ఉండదు. ఒక అద్భుతము జరిగిందని ప్రజలు తప్పక గ్రహిస్తారు. ఇప్పుడు, ఏమి జరిగినదని తెలుసుకొనుటలో వారు కొంత మోసగించబడవచ్చును కానీ ఏదో జరిగినదని తప్పక వారికి తెలుస్తుంది. ఇక దుఃఖకర విషయమేమంటే వారు విడిచిపెట్టబడ్డారనేది దురదుష్టకరమైన సత్యము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును, వచ్చే వారపు కార్యక్రమములో ప్రకటన గ్రంథములో చెప్పబడిన వాటికి పూర్తి సారూప్యముగా ఇది ఎలా మార్చబడనున్నదో వివరిస్తాము. కాని, రోస్, దీనిని తిరిగి నేను చర్చించాలనుకుంటున్నాను. ఆయన "తొలగించుటనే" శక్తివంతమైన క్రియను గురించి కూడా చెబుతున్నాడు. తరువాత అతడు ఎక్, గ్రీకు పదమైన ఎక్ ను ఉపయోగిస్తున్నారు, తరువాత అతడు "రాబోవు ఉగ్రతనుండి" అంటున్నాడు. రాబోవు ఉగ్రతనుండి అని చెప్పడానికి వాడిన గ్రీకు పదమునకు ముందు డెఫినెట్ ఆర్టికల్ వాడబడినది.

డా. రోనీ రోడెస్: అవును.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఇప్పుడు, ఎక్ అనే పదమును తీసుకుంటే. ఎక్ అనే పదమునకు అర్థమేమిటి? ఆయన మనలను దేనినుండి తొలగిస్తున్నారు.

డా. రోనీ రోడెస్: మంచిది, అనగా "దానినుండి" లేక "బయటకు తీయుట" అని అర్థము. చూడండి, దేవుడు మనలను శ్రమకాలమును అనుభవించునట్లు చేసి సంరక్షించడు. ఆయన మనలను శ్రమకాలమును

అనుభవించకుండా చేయును. దానిని మనము కేవలము 1 థెస్సలొనీకయులకు 1:9-10 లోనే కాక ప్రకటన 3:10 కూడా చూస్తాము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అదే మాట.

డా. రోనీ రోడెస్: మనము శ్రమకాలమునుండి మరియు పరీక్షల సమయము నుండి తప్పించబడతామని చెప్పడానికి ఒకే మాటను ఉపయోగించారు. ఇతర ఆలోచన విధానములు వారు చెబుతున్నట్లుగా శ్రమల కాలమును, లేక శ్రమల కాలములో సగము తరువాత, లేక శ్రమల కాలములో కొంత సమయము మిగిలి యుండగా కాదు కాని పూర్తిగా శ్రమలనుండి తప్పించబడుదుము. సంఘము వాటినుండి తొలగించబడుతుంది. మరియు జాస్, ఉగ్రత అన్న పదము చాలా చాలా ముఖ్యమైనది. ఆంగ్లములో డెఫినెట్ ఆర్టికల్ కు అంత ప్రాధాన్యత లేదు, వాటికి ప్రాధాన్యత ఉండదు. కాని మూల బాష గ్రీకులో వాటికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ఉదాహరణకు, నేటి గ్రీకు వ్యాకరణములలో డెఫినెట్ ఆర్టికాల్ గురించిన అనేక విషయాలు మరియు ఒక ప్రత్యేక విషయమును అవి ఎలా తెలియచేస్తాయోననే వాటిని గ్రహించగలుగుతారు. భూ గ్రహముపై రానైయున్న ఒక ప్రత్యేక కాలము అది. మరియు ఆ ప్రత్యేక సమయము నుండి సంఘము తొలగించబడుతుంది లేక విడిపించబడుతుంది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : వారికి ఈ విషయము స్పష్టముగా తెలుసు.

డా. రోనీ రోడెస్: అవును.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : సరే. ఈ ఉగ్రత మునుపెన్నడూ కలుగలేదు మరియు ఇది తరువాత శ్రమల కాలములో కలుగుతుంది. మరియు యేసు రానైయున్న ఉగ్రత కాలమంతటి నుండి విశ్వాసులను తొలగించును.

డా. రోనీ రోడెస్: ఇది కశ్చితముగా జరుగుతుంది. మరియు వారికి ఈ విషయములను తెలియచేస్తున్న వ్యక్తి పాత నిబంధనలో నిష్ణార్థుడైనవాడు. యూదులలో ఎంతో విద్యావంతుడైన అపొస్తలుడైనా పౌలును గురించి మేము చెబుతున్నాము. కనుక అతడు తప్పకుండా వారికి దేవుని మహాదినమును గురించి మరియు మానవులపైకి రానున్న మహా ఉగ్రత దినము గురించి తప్పక చెప్పి యుంటాడు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : సరే, రోన్, ఇక్కడ ఒక ప్రత్యేక మాట "ఉగ్రత, రాబోవు ఉగ్రత" వ్రాయబడినది. ఆ ఉగ్రతకు వాడబడిన పదము ఒర్గే, గ్రీకు పదము ఒర్గే. ఇది పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలో వ్రాయబడుటను చూస్తాము. కొన్ని ఉదాహరణలను గమనిద్దాము. వారికందరికి ఇది తెలుసు కనుక పాతనిబంధన నుండి ఒక ఉదాహరణ చెప్పండి, ఎడ్.

డా. ఎడ్ హిండ్సన్: మంచిది మొదటిగా జఫాన్యా 1:15 లో, "ఆ దినము ఉగ్రతదినము, శ్రమయు ఉప ద్రవమును మహానాశనమును కమ్ముదినము అని ఉన్నది". పాత నిబంధనలో ఇది వివరించబడిన ప్రతి సమయములోను ఇది శ్రమ దినముగా, తీర్పుదినముగా తెలియచేయబడినది. A .T. రోబెర్ట్ సన్ గ్రీకు వ్యాకరణములో గతములో యెన్నడునూ జరగనటువంటి మరియు భవిష్యత్తులోనే జరుగు క్రియ అని మనము అర్థము చేసుకొనుటకు తెలియచేస్తున్నట్లుగా దీనికి అంత్యకాలమునకు సంబంధించిన ప్రాధ్యానత ఉన్నది.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఓహ్, అవును, రోన్ పాత నిబంధన నుండి మరొక ఉదాహరణ చెప్పండి.

డా. రోనీ రోడెస్: అది యెషయా 13:9 లో, "యెహోవా దినము వచ్చుచున్నది. దేశమును పాడుచేయుటకును పాపులను బొత్తిగా దానిలోనుండకుండ నశింపజేయుట కును క్రూరమైన ఉగ్రతతోను ప్రచండమైన కోపము తోను అది వచ్చును." అని ఉన్నది దీనికి మించిన ఉగ్రత మరొకటి ఉండదు.

డా. రోనీ రోడెస్: భవిష్యత్తులో తప్పక జరగనైయున్న ఉగ్రత కాలమిది, మానవుడు మునుపెన్నడూ దేవుని నుండి పొందుకొననటువంటి దేనితోనూ పోల్చుటకు సాధ్యముకానంత భయంకరమైన ఉగ్రత సమయమది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఈ విషయానికి కొంత దూరముగా ఉండే ఒక సంగతిని ఇక్కడ నేను చెప్పాలని అనుకుంటున్నాను. నిజమేమంటే, కొందరు "ఓహ్, దేవుడు ప్రేమకలిగిన దేవుడు. ఆయన ప్రజలను ఎన్నటికిని శిక్షించడు నరకము ఉండదు" అంటారు. ఈ వచనములు దేవుడు పరిశుద్ధుడైన దేవుడు మరియు అన్నిటికీ అంతముగా ఆయన అంత్యకాలములో మానవులందరినీ తీర్పుతీర్చునని తెలియచేస్తున్నవి.

డా. రోనీ రోడెస్: మంచిది, అది నిజమే. దేవుడు ప్రేమగల దేవుడే, కాని దేవుడు పరిశుద్ధుడైన దేవుడు కనుక తన పరిశుద్ధతకు ఆటంకము కలిగినప్పుడు ఆయన ఉగ్రతను కొమ్మరించును. ఇది పాత నిబంధనలో నియమము మాత్రమే కాదు కొత్త నిబంధనలోని నియమము కూడా. యెవ్వరునూ దీనినుండి తప్పించుకొనలేరు. ప్రతి మానవుడు లెక్క అప్పగించవలెను. దేవుని న్యాయతీర్పు ఆలస్య మగుట వలన తీర్పు ఉండదని అనేకులు అనుకుంటున్నారని నాకు తెలుసు. శ్రమ కాలమును గురించిన విషయాలకై చూస్తూనే ఉండండి. అప్పుడే అవిశ్వాసపు జనాంగములపై చివరిగా దేవుడు కుమ్మరించు ఉగ్రత కాలము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును. అయితే యేసు మనకొరకు సిలువ శ్రమను అనుభవించి మన పాప పరిహారమంతటిని చెల్లించెననేది ఇందులోని శుభవార్త. మనకు బదులుగా ఆయన ఉగ్రతను భరించెను. ఇంకా

నీవు యేసుతో వ్యక్తిగత సహవాసము లేకుండా జీవిస్తున్నట్లైతే నీవు అనుభవించ నవసరములేని ఉగ్రతను స్వయముగా నీమీదకు నీవే కొనితెచ్చుకుంటున్నావు. దానిని యేసుకు అప్పగించుకొనుము ఆయన అన్నిటికీ పరిహారము చెల్లించియున్నాడు నీవు పూర్తిగా స్వతంత్రుడవు. ఇది దేవుడు నీకిచ్చిన ఉచిత బహుమానము. అయితే రాబోవు ఉగ్రతను గురించిన ఉదాహరణను నూతన నిబంధననుండి ఒకటి చూపించండి.

డా. మార్క్ హిచ్ కాక్: మంచిది, యేసు మత్తయి 24 లో ఒలీవల కొండపై ప్రసంగము చేస్తూ, "అప్పుడు మహా శ్రమ కలుగును, లోకారంభము నుండి ఇప్పటివరకును అట్టి శ్రమ కలుగలేదు, ఇక ఎప్పు డును కలుగబోదు. ఆ దినములు తక్కువ చేయబడక పోయిన యెడల ఏ శరీరియు తప్పించుకొనడు. ఏర్పరచ బడినవారి నిమిత్తము ఆ దినములు తక్కువ చేయబడును." అని యేసు చెప్పెను. కనుక ఇది ఇప్పటివరకు ఎన్నడూ లేనంత భయంకరమైన ఉగ్రత కాలము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును, అపోస్తలుడైన పౌలు 1 థెస్సలొనీకయులకు 1 అధ్యాయములో రాబోవు ఉగ్రత మరియు రాబోవు ఉగ్రతనుండి మిమ్మును తప్పించుటకు పరలోకమునుండి రానైయున్న దేవుని కుమారుని ప్రత్యేక్షత కొరకు ఎదురుచూస్తున్న విషయమిదే అని తెలియచేస్తున్నాడు. ఈ ఉగ్రత అంతటినుండి ఆయన మనలను తప్పించును.

ఇదే ప్రాధమిక క్రైస్తవులు అవలంబించిన యేసు సంఘ ఆరోహణము కొరకు త్వరగా రానున్నారనే సిద్ధాంతము. మేము కొన్ని ఉదాహరణలు మాత్రమే చూపించ తలంచాము. నూతన నిబంధనలో 44 ఉదాహరణలను మీరు చూడవచ్చును. మీకు ఇష్టమైన ఒక ఉదాహరణ చెప్పండి ఎడ్.

**డా. ఎడ్ హిండ్సన్:** 1కొరింథీ 1:7, "మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచున్నారు." మీరు ఆపేక్షతో ఎదురుచూస్తున్నట్లైతే మీరు రానైయున్న వానికొరకు ఎదురుచూస్తున్నారు ఎందుకంటే ఆయన మీకొరకు వస్తున్నారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మార్క్?

**డా. మార్క్ హిచ్ కాక్:** ఫిలిప్పీ 3:20, "మన పౌరస్థితి పర లోకమునందున్నది; అక్కడనుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము". ఆయన రాకకోరకు ఆసక్తితో చూస్తున్నాము; ఆయన ఏ క్షణములోనైనా వచ్చునని అది తెలియచేస్తున్నదని నా నమ్మకము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : రోన్?

**డా. రోనీ రోడెస్:** తీతుకు 2:13-14, మనము "శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము, అనగా మహా దేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమయొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచున్నాము". ఇప్పుడు, నీవు శ్రమల కాలములో సగము లేక మూడు వంతులు లేక శ్రమల కాలమంతయూ అనుభవిస్తే అప్పుడది శుభప్రదమైన నిరీక్షణ కాదు. మనము శ్రమల కాలమును తప్పించుకొనుట వలననే అది శుభప్రదమైన నిరీక్షణ. మనము ఈ సమయమంతటినుండి తప్పించబడుదుము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును. ఇనాకిష్టమైన పదము మరనాత. ఇది ఒక అరమాయికు పదము, దానిని గ్రీకు సంఘముతో ఉపయోగిస్తున్నప్పుడు దాని అర్థము వారికందరికి తెలిసి యుంటుంది. మరియు దానర్థము "ప్రభువా, రమ్ము". కనుక వారి పలకరింపు మాట "షాలోమ్", హలో, లేక "ప్రభువా, రమ్ము"

సరేనా? వారిలా ఎందుకు అంటున్నారు? ఎందుకనగా వారు ప్రభువు రాకడను ఏ క్షణములోనైనా జరుగునని ఎదురుచూస్తున్నారు. ఆయన వచ్చునని వేచి చూచారు. పౌలు వారితో తనను కూడా చేర్చుకుంటున్నాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : అవును. వచ్చే వారం, ప్రియులారా, రెండవ రాకడకు భిన్నముగా సంఘ ఆరోహణము ప్రత్యేకముగా ఎందుకు జరగనున్నదో చర్చించనున్నాము. రెండిటి మధ్య శ్రమకాలము ఉన్నది. ఎందుకంటే బైబిలు ఈ రెండు సందర్భములకు ముందు జరుగు సన్నివేశములను చాలా స్పష్టముగా తెలియచేస్తున్నది. కనుక నీవు ఒక నిర్ణయము తీసుకోవలసి యుంటుంది. వాటికి సంబదించిన వచనాలను చూపనున్నాము. మనలను ఆ నిర్ణయమునకు తీసుకు వచ్చుటకు వ్రాయ బడిన బైబిలు వచనములు ఇవే. ఆ నిర్ణయములను మీకు చెప్పనున్నాము. కనుక, వచ్చే వారము తప్పక చూస్తారని ఆశిస్తున్నాను.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org